క్లుప్తంగా

బజరంగ్ నేత్ర జ్యోతి కళ్లజోళ్ల పంపిణీ



పెదకాకాని: బజరంగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని నంబూరు గ్రామంలో బుధవారం కళ్ళజోళ్ళ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ నెల 4న నంబూరు గ్రామంలో బజరంగ్ సంక్షేమ సంగమం వైద్య శిబిరాలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో శిబిరానికి హాజరైన గ్రామస్తులకు వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించి 879 మందికి వ్యక్తిగత కళ్ళజోళ్ళు అవసరమని నిర్ధారించారు. ఈ మేరకు బజరంగ్ ఫౌండేషన్ సమకూర్చిన కళ్ల జోళ్లను వ్యవస్థాపకులు అంబటి మురళీకృష్ణ అందజేశారు.

నేడు సైతం పంపిణీ...

నంబూరులో ఈ నెల 5న బజరంగ్ నేత్రజ్యోతి వైద్య శిబిరంలో పాల్గొన్న 780 మంది రోగులకు డాక్టర్ల సలహా మేరకు కళ్ళజోళ్ళు అందించడం జరుగుతుందన్నారు. గురువారం మధ్యాహ్నం 3 గంటల నుంచి 6 గంటల వరకు కళ్ళజోళ్ళు పంపిణీ చేస్తామన్నారు. వ్యక్తిగత కళ్ళజోళ్ళకు అందుబాటులో ఉండి తమ కళ్ళజోళ్ళను పొందాలని అంబటి మురళీ కృష్ణ కోరారు.

ప్రారంభమైన క్రైస్తవ ఉపవాస ప్రార్థనలు

కాకుమాను: క్రైస్తవ సోదరులు నియమ నిష్ఠలతో చేసే ఉపవాస ప్రార్థనలు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. మండలంలోని అన్ని గ్రామాలలో ఈస్టర్ పండుగను పురస్కరించుకుని నలభై రోజుల పాటు దైవ భక్తులు ఉపవాసాలు ఉండి ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. స్థానిక ఆంధ్రా ఇవాంజలికల్ లూథరన్ పరిశుద్ధ దేవాలయ ప్రాంగణంలో భస్మ బుధవారం సందర్భంగా భక్తులకు తేనీటి విందు నిర్వహించారు. మార్చి 28 వరకు ఉపవాసాలు ఉండి 29తో ముగిస్తారు. తొలుత దైవజనులు కృపాదానం దైవ సందేశం చేశారు. అధిక సంఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు.

వీవీఐటీ అధ్యాపకురాలికి డాక్టరేట్



పెదకాకాని: వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి కళాశాలలోని సైన్స్ అండ్ హ్యుమానిటీస్ విభాగానికి చెందిన కామరసు లలిత 'వేస్ట్ వాటర్ ట్రీట్ మెంట్' పై చేసిన పరిశోధనలకు గాను విజ్ఞాన్ విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పట్టా పొందినట్లు కళాశాల చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ తెలిపారు. వీవీఐటీ కళాశాలకు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ కామరసు లలిత ' సింథసిస్ అండ్ ఇవాల్యుయేషన్ ఆఫ్ జీసీఎన్- ఎన్‌హ్యాన్స్‌డ్ బైమెటాలిక్ ఆక్సైడ్స్ ఫర్ ఎఫిషియన్ట్ ఫోటో కెటాలిటిక్ డిగ్రేడేషన్ ఆఫ్ మెథిలీన్ బ్లూ అండ్ డైక్లోఫెనాక్ ఇన్ వేస్ట్ వాటర్ ట్రీట్మెంట్' అంశంపై పరిశోధనా పత్రాలను ప్రొఫెసర్ డాక్టర్ నన్నపనేని సత్యశ్రీ పర్యవేక్షణలో అందించడం ద్వారా ఈ డాక్టరేట్ పొందినట్లుగా తెలిపారు. అనంతరం కామరసు లలితను చైర్మన్ వాసి రెడ్డి విద్యాసాగర్, వైస్ చైర్మన్ వాసిరెడ్డి మహదేవ్, ప్రిన్సిపల్ డాక్టర్ వై మల్లికార్జున రెడ్డి, డీన్ అకడమిక్ డా కె గిరిబాబు, డీన్ ఫ్రెష్‌మెన్ డాక్టర్ ఎం రఘురామ్, సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగాధిపతి డాక్టర్ జె విజయకృష్ణ అభినందించారు .

షూటింగ్‌లో కేఎల్‌యూ విద్యార్థికి బంగారు పతకాలు



తాడేపల్లిరూరల్: స్థానిక వడ్డేశ్వరం కేఎల్ యూనివర్సిటీలో సీఎస్ఐటీ మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థి జూనియర్ వరల్డ్‌కప్‌లో రెండు బంగారు పతకాలు సాధించినట్లు వర్సిటీ క్రీడల అసోసియేట్ డీన్ డాక్టర్ కె.హరికిషోర్ తెలిపారు. బుధవారం యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 12 నుంచి 18వ తేదీ వరకు స్పెయిన్‌లో జరుగుతున్న జూనియర్ వరల్డ్‌కప్ పోటీలలో తమ విశ్వవిద్యాలయంలో సీఎస్ఐటీ మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థి మద్దినేని ఉమా మహేష్ రైఫిల్ షూటింగ్‌లో ఒకే చాంపియన్ షిప్‌లో రెండు బంగారు పతకాలు సాధించి సంచలనం సృష్టించాడన్నారు. ఎయిర్ రైఫిల్ మిక్స్‌డ్ బృందం పోటీలలో కూడా ఉమా మహేష్ బంగారు పతకాన్ని సాధించాడని వివరించారు. ఈ సందర్భంగా వైస్ చాన్స్‌లర్ డాక్టర్ జి.పార్థ సారధివర్మ, ప్రొ.వైస్ చాన్స్‌లర్లు డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకటరామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమం విభాగాధిపతి డాక్టర్ సీహెచ్ హనుమంతరావు, వ్యాయామ అధ్యాపకులు తదితరులు బంగారు పతకాలను సాధించిన ఉమామహేష్‌ను అభినందించారు.

గాంధీజీ గ్రామ స్వరాజ్యం..జగనన్న పాలనలో సాకారం

- గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఉమ్మారెడ్డి
- రెడ్డిపాలెం గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలకు బలసానితో కలిసి శంకుస్థాపనలు



సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న ఉమ్మారెడ్డి, బలసాని కిరణ్‌కుమార్

గుంటూరు రూరల్: అంతా కలిసి సమిష్టిగా కృషి చేసి మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుందామని గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి ఉమ్మారెడ్డి రమణ తెలిపారు. బుధవారం 48వ డివిజన్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు.అనంతరం ఆత్మీయ సమావేశంలో పత్తిపాడు నియోజకవర్గం సమన్వయకర్త బలసాని కిరణ్‌కుమార్‌తో కలిసి పాల్గొన్నారు. రెడ్డిపాలెం మెయిన్‌రోడ్డు ఆదిత్యనగర్ 1వ లైను నుంచి రిజర్వాయర్ వరకూ రూ.2 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన డివిజన్ వైఎస్సార్‌సీపీ శ్రేణుల ఆత్మీయ సమావేశంలో ఉమ్మారెడ్డి రమణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యాన్ని తెచ్చారన్నారు. సమన్వయకర్త బలసాని కిరణ్‌కుమార్ మాట్లాడుతూ పార్టీలకు, కుల,మతాలకు అతీతంగా 32 లక్షల మంది పేదలకు ఇళ్ల స్థలాలను అందించి, వారి సొంతింటి కలను సాకారం చేసి జగనన్న చరిత్ర సృష్టించాడన్నారు. జగనన్నకు మనమంతా అండగా ఉండి మరోసారి ఆయనను ముఖ్యమంత్రిని చేసుకునేందుకు సైనికుల్లా కృషి చేద్దామన్నారు. పత్తిపాడు నియోజకవర్గానికి సమన్వయకర్తగా జగనన్న పంపాడని ప్రతి ఒక్కరూ మీ కుటుంబంలోని ఒక బిడ్డగా ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు ఎంపీపీలు, ఎంపీటీసీ సభ్యులు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, సర్పంచ్‌లు, సొసైటీల చైర్మన్‌లు, డైరెక్టర్‌లు, వైఎస్సార్‌సీపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సమన్వయకర్త బలసాని కిరణ్ కుమార్, పక్కన ఉమ్మారెడ్డి

అభివృద్ధిని చూసి ఓర్వలేక టీడీపీ నాయకుల దుష్ప్రచారం

- వైఎస్సార్‌సీపీకి పెరుగుతున్న ప్రజాదరణ చూసి సిగ్గుపడుతున్న టీడీపీ నాయకులు
- మునిపల్లె పీఏసీఎస్ చైర్మన్ కోటా శ్రీనివాసరావు



సమావేశంలో మాట్లాడుతున్న కోటా శ్రీనివాసరావు

పొన్నూరు: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సాగుతున్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక టీడీపీ నాయకులు మతిభ్రమించి మాట్లాడుతున్నారని వైఎస్సార్‌సీపీ నాయకులు మండిపడ్డారు. బుధవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. మునిపల్లె పీఏసీఎస్ చైర్మన్ కోటా శ్రీనివాసరావు మాట్లాడుతూ పొన్నూరులో గత పాతికేళ్ల టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధి, నాలుగున్నరేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో జరిగిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. దుష్ప్రచారాలతో కాకుండా, మీ హయాంలో చేసిన అభివృద్ధిని చెప్పుకుంటూ ప్రజల్లోకి వెళ్లాలని ధూళిపాళ్లకు సూచించారు. ఆసరా సంబరాలలో వేలాది మంది మహిళలు పాల్గొని సీఎం జగనన్నకు జేజేలు పలుకుతుంటే తట్టుకోలేక అసత్య ప్రచారాలతో కాలం వెళ్లదీసే పనిలో టీడీపీ నాయకులు ఉన్నారని విమర్శించారు. అగ్ర కుల అహంకారంతో పెత్తందారీ వ్యవస్థను ఇన్నేళ్లుగా కొనసాగించిన ధూళిపాళ్ల వైఖరికి వైఎస్సార్‌సీపీ చరమగీతం పాడిందని అన్నారు. విద్యావంతుడైన ఉమ్మారెడ్డి వెంకటరమణ ఎంపీ అభ్యర్థిగా రావడంతో టీడీపీ నాయకులు జీర్ణించుకోలేక పోతున్నారని విమర్శించారు. సమావేశంలో ఏఎంసీ చైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు నన్నపనేని అంకినీడు చౌదరి, బీసీ సెల్ అధ్యక్షుడు కొల్లేరు శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు రుద్రపాటి ఆదిశేషు, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి శివరామకృష్ణ, ఎస్సీసెల్ మూర్తిరాజు, షేక్.సుభాని తదితరులు పాల్గొన్నారు.

ప్రత్తిపాడు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా రవిదేవరాజు



గుంటూరు రూరల్: ప్రత్తిపాడు వ్యవసాయ మార్కెట్ యార్డ్ నూతన పాలక మండలిని రాష్ట్ర ప్రభుత్వం బుధవారం నియమించి ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్తర్వుల్లో భాగంగా గౌరవ చైర్మన్‌గా స్థానిక ఎమ్మెల్యే మేకతోటి సుచరిత కొనసాగనున్నారు. అదేవిధంగా వ్యవసాయ మార్కెట్ యార్డ్ నూతన చైర్మన్‌గా ఏటుకూరుకు చెందిన ఆళ్ళ రవిదేవరాజు, వైస్ చైర్మన్‌గా జొన్నలగడ్డ బుజ్జిలను నియమించారు. కమిటీ సభ్యులుగా చేపర్తి లక్ష్మణ, బొల్లెద్దుల వెంకటేశ్వర్లు, ముద్రబోయిన మీన, నూర్ బాషా నాగుర్‌బీ, ముప్వ భద్రయ్యచౌదరి, గుమ్మడి వెంకటేశ్వరరావు, కొమ్మగిరి శ్రీబాజీ, గొళ్ళ దివ్య, సింగారెడ్డి జ్యోతి, కందుకూరి జ్యోతి, దుగ్గెంపూడి కిషోర్‌రెడ్డి, అచంట బాబు రావు, కుందురి రామిరెడ్డి, వట్టిచెరుకూరు పీఏపీఎస్ ప్రెసిడెంట్‌ను, జిల్లా అగ్రిట్రేడ్ మార్కెటింగ్ ఆఫీసర్‌లను సభ్యులుగా ఎంపిక చేసి అనుమతులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్‌గా ఎంపికైన ఆళ్ళ రవిదేవరాజు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీలో తనకు పదవి వచ్చేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయక శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు.

ఆర్‌వీఆర్‌జేసీ అధ్యాపకురాలికి డాక్టరేట్



గుంటూరు రూరల్: విద్యార్థి, అధ్యాపకుడి లక్ష్య సాధనకు తమ కళాశాల ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆర్‌వీఆర్‌జేసీ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె శ్రీనివాస్ తెలిపారు. బుధవారం చౌడవరం గ్రామంలోని కళాశాలలో ఏర్పాటు చేసిన అధ్యాపకురాలి అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తమ కళాశాలకు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ లక్ష్మీ చైతన్యకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసిందన్నారు. 'రీఇన్ఫోర్స్‌డ్ గార్నెట్ అల్యూమినియం కాంపోజిట్ ఫర్ పిస్టన్ అప్లికేషన్' అనే అంశంపై తన పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు డాక్టరేట్ లభించిందన్నారు. డాక్టరేట్ పొందిన అధ్యాపకురాలిని కళాశాల అధ్యక్షుడు డాక్టర్ ఆర్ శ్రీనివాస్, సెక్రటరీ కరస్పాండెంట్ ఆర్ గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె కృష్ణప్రసాద్, డైరెక్టర్ డాక్టర్ కె రవీంద్ర, ఏవో డైరెక్టర్ డాక్టర్ ఎన్వీ శ్రీనివాసరావు, డాక్టర్ కృష్ణప్రసాద్‌లు అభినందించారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో శ్రమించాలి



వార్షికోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న లేళ్ల అప్పిరెడ్డి

ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి

గుంటూరు రూరల్: సంకల్పం ఉంటే సాధించలేనిది ఏదీ లేదని మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలామ్ చెప్పినట్లు ఉన్నతమైన కలలు కని వాటిని సాకారం చేసుకునేందుకు ప్రతి విద్యార్థి కృషి చేయాలని ప్రభుత్వ విప్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి విద్యార్థులకు పిలుపునిచ్చారు. బుధవారం అంకిరెడ్డిపాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా తొలుత పాఠశాల ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన చదువుల తల్లి సరస్వతీదేవి విగ్రహాన్ని స్థానిక పెద్దలు, పలువురు విద్యా ప్రముఖులతో కలిసి ప్రభుత్వ విప్ ఆవిష్కరించారు. అనంతరం అక్కడే నూతనంగా నిర్మించిన లేళ్ల అప్పిరెడ్డి కళావేదిక, వాటర్ ప్లాంట్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు వి.సరోజిని అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. ప్రార్థించే పెదవుల కన్నా సాయంచేసే చేతులు మిన్న అని అన్నారు. జగనన్న నాడు–నేడు కార్యక్రమాన్ని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వచ్చిన అనేక మంది గ్రామ పెద్దల సహాయ సహకారాలతో పాఠశాలను అన్ని వసతులతో ఆధునీకరించినట్లు ఆయన వెల్లడించారు. పాఠశాలతో పాటు అనేక ప్రగతి పనులతో గ్రామ రూపురేఖలే సమూలంగా మారిపోయినట్లు చెప్పారు. చెరువు ఆధునీకరణ, దాని చుట్టూ వాకింగ్ ట్రాక్, దానికి ఇరువైపులా ప్రగతికి మెట్లు అయిన పచ్చని చెట్లు, హరిత వనం, ప్లే జోన్, బాస్కెట్ బాల్ కోర్టు తదితరాల ఏర్పాటుతో పాటు స్మశానవాటికను సైతం సుందర ఉద్యానవనంలా తీర్చిదిద్దినట్లు ఆయన వివరించారు. ఇంకా అనేక అభివృద్ధి పనులు ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నట్టు ప్రకటించారు. పాఠశాలకు అనుసంధానంగా క్రికెట్ కోచింగ్ సెంటర్ కూడా త్వరలోనే అందుబాటులోకి రానున్నట్లు చెప్పారు. రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ అధ్యక్షుడు మందపాటి శేషగిరిరావు మాట్లాడుతూ అంకిరెడ్డిపాలెం గ్రామాభివృద్ధికి కంకణం కట్టుకున్న ప్రభుత్వ విప్ లేళ్ల అప్పిరెడ్డి సంకల్పం ఎంతో గొప్పదని కొనియాడారు. మంచి తలంపుతో ఆయన ముందుకు సాగిన ఫలితంగానే నేడు అంకిరెడ్డిపాలెం ప్రగతి పథంలో పరుగులు తీస్తున్నట్లు చెప్పారు. అప్పిరెడ్డిని ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ తమ తమ గ్రామాల అభివృద్ధికి నడుం బిగించాలని కోరారు. వార్షికోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శ్యామల వెంకటరమణ బ్రహ్మారెడ్డి, అంకిరెడ్డిపాలెం డెవలప్‌మెంట్ కమిటీ అధ్యక్షుడు లేళ్ళ పెద్ద అప్పిరెడ్డి, కార్యదర్శి కుర్రి సాంబిరెడ్డి, ఉపాధ్యక్షుడు కుర్రి పుల్లారెడ్డి, దేవగిరి రామలింగారెడ్డి, యర్రం సాంబిరెడ్డి, ఏసీ కళాశాల ప్రిన్సిపాల్ మోజెస్, దేవగిరి గంగాధరరెడ్డి, మున్నంగి సంజీవరెడ్డి, ఈదా వెంకటేశ్వరరెడ్డి, వజ్రాల వెంకటేశ్వరరెడ్డి, పేరెంట్స్ కమిటీ చైర్‌పర్సన్ మున్నంగి అనిత, విగ్రహ శిల్పి సుభాని తదితరులు పాల్గొన్నారు.

నూతన విద్యుత్ సబ్‌స్టేషన్‌లు ప్రారంభం



విద్యుత్ సబ్ స్టేషన్‌ను ప్రారంభిస్తున్న మనోహర్ నాయుడు

గుంటూరు రూరల్: ప్రతి గ్రామానికి మౌలిక సదుపాయాలను కల్పించి ప్రజా సంక్షేమానికి కృషి చేయటం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి లక్ష్యమని నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు తెలిపారు. బుధవారం ఏటుకూరు జగనన్న కాలనీ, రెడ్డిపాలెం, అంకిరెడ్డిపాలెం గ్రామాల్లో నూతనంగా అధునాతన టెక్నాలజీతో ఏర్పాటు చేసిన విద్యుత్ సబ్‌స్టేషన్‌లను ప్రారంభించారు. మేయర్ మాట్లాడుతూ ఏటుకూరు జగనన్న కాలనీలో రూ. 6 కోట్లతో అధునాతన టెక్నాలజీని ఉపయోగించి ఇండోర్ సబ్‌స్టేషన్‌తో పాటు రెడ్డిపాలెం గ్రామంలో రూ 3.5 కోట్లు, అంకిరెడ్డిపాలెం గ్రామంలో రూ 3.5 కోట్లతో విద్యుత్ సబ్‌స్టేషన్‌లు రూ 13.కోట్లతో నిర్మించి ప్రారంభించటం జరిగిందన్నారు. శివారు గ్రామాల్లో విద్యుత్ సమస్యలను తొలగించేందుకు నూతన విద్యుత్ సబ్‌స్టేషన్‌లను నిర్మించటం జరిగిందన్నారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఈఈ తిరుమల శెట్టి శ్రీనివాసబాబు, సీహెచ్ వెంకటేశ్వరరావు, ఎం శ్రీనివాసరావు, సుబ్బరాయుడు, ప్రసాదరావు విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు నైపుణ్యాభివృద్ధిపై దృష్టి పెట్టాలి

అపారి ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ డాక్టర్ రవి ఖేతర్‌పాల్



విజ్ఞాన్ యూనివర్సిటీలో అపారి ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ డాక్టర్ రవి ఖేతర్‌పాల్, పొట్లూరి భాస్కరరావు తదితరులు

చేబ్రోలు: చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో 'ఇండస్ట్రీ అకడమియా ఇంటరాక్షన్ ప్రోగ్రామ్' బుధవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా బ్యాంకాక్‌లోని అపారి (ఆసియా–పసిఫిక్ అసోసియేషన్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్స్) ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ డాక్టర్ రవి ఖేతర్‌పాల్ మాట్లాడుతూ విద్యార్థులకు పాఠ్యాంశాలను అధ్యాపకులతో మాత్రమే కాకుండా ఇండస్ట్రీ ప్రముఖులతో బోధిస్తే సాంకేతికంగా ఉత్తమ ఫలితాలను రాబట్టవచ్చునని తెలిపారు. ఇండస్ట్రీలతో ఎక్కువగా అవగాహన ఒప్పందాలను ఏర్పరచుకుంటే విద్యార్థులకు ప్రాక్టికల్ నాలెడ్జ్ స్కిల్స్ అందించడంతో పాటు ఇంటర్న్‌షిప్స్‌కు పంపించడానికి వీలుగా ఉంటుందన్నారు. ప్రస్తుతం ఇండస్ట్రీల్లో అభ్యర్థుల కొరత ఎక్కువగా ఉందని నైపుణ్యం కలిగిన అభ్యర్థులకు మంచి అవకాశాలు వస్తాయన్నారు. ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ పొట్లూరి భాస్కరరావు మాట్లాడుతూ అగ్రికల్చర్ విద్యనభ్యసించే విద్యార్థులు రైతులకు అవసరమైన రీసెర్చ్ టెక్నాలజీలను అందించి మార్కెటింగ్ మెలుకువలను నేర్పించాలన్నారు. ఇక్రిసాట్ మాజీ సైంటిస్ట్ కేపీసీ రావు, ఎస్ఐపీహెచ్ఎం జాయింట్ డైరక్టర్ కేపీ విధు, ప్రొఫెసర్ పీ.శ్రీనివాసరావు, వైస్ చాన్స్‌లర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ ఎంఎస్ రఘునాథన్ పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే కిలారి వెంకటరోశయ్య
- మహిళలకు ఆసరా నమూనా చెక్కు అందజేత



సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య



పొదుపు సంఘాల మహిళలకు ఆసరా నమూనా చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే

పెదకాకాని: మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే కిలారి వెంకటరోశయ్య అన్నారు. పెదకాకాని మండలంలోని డ్వాక్రా సంఘాల మహిళలకు మంజూరైన వైఎస్సార్ ఆసరా నమూనా చెక్కును బుధవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు ఎంపీపీ తుల్లిమిల్లి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. సభకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో పేద, మధ్యతరగతి ప్రజల జీవనశైలిలో మార్పులు రావడం, ఆర్థికంగా బలోపేతం కావడమే నిజమైన అభివృద్ధి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రజా సంకల్పయాత్రలో ప్రజలతో మాట్లాడి జీవన స్థితిగతులు స్వయంగా తెలుసుకుని నవరత్నాలు ప్రకటించడం జరిగిందన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే తద్వారా కుటుంబం, రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు. రాష్ట్రాభివృద్ధికి విద్య, వైద్యం, వ్యవసాయం ప్రధానమైనవిగా భావించిన ప్రభుత్వం వాటికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్రంలో 70 నుంచి 75 శాతం ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం కావాలనే ఆకాంక్షతో ప్రభుత్వం పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తుల్లిమల్లి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ సభ్యురాలు గొళ్ళ జ్యోతి, ఎంపీడీఓ బివి మల్లేశ్వరరావు, ఏపిఎం బి రాజు, సర్పంచులు గొళ్ళ స్వరూపరాణి, పిట్టు శివ కృష్ణారెడ్డి, వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ సయ్యద్ సుబాని, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ బందెల ఉదయ్‌శంకర్, పీఏసీఎస్ చైర్‌పర్సన్ మేరిగ సుబ్బారావు, శ్రీరెడ్డి, ఆలపాటి రాఘవ, సుంకర కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కనుల పండువగా శ్రీనివాసుని బ్రహ్మోత్సవాలు

హాజరైన ప్రముఖులు



అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దేవదాయ శాఖ సలహాదారు శ్రీకాంత్

గుంటూరు రూరల్: గోరంట్ల గ్రామంలోని లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ 20వ వార్షిక బ్రహ్మోత్సవాలు గ్రామ మాజీ సర్పంచ్ యర్రంశెట్టి వేణుగోపాల్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. బుధవారం జరిగిన పూర్ణాహుతి, ధ్వజారోహణము, మహా అన్నదాన కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి ధర్మచరణ్, రాష్ట్ర దేవదాయ శాఖ సలహాదారుడు జ్వాలాపురం శ్రీకాంత్‌లు హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తులసి ధర్మచరణ్ మాట్లాడుతూ గోరంట్ల గ్రామంలో దేవాలయాల అభివృద్ధికి యర్రంశెట్టి వేణుగోపాల్ విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. ఆయన బాటలో గ్రామస్తులు, యువత నడుస్తూ గ్రామ అభివృద్ధికి బాటలు వేయటం ఎంతో గొప్ప విషయమన్నారు. యర్రంశెట్టి వేణుగోపాల్ మాట్లాడుతూ కలియుగ దైవం వేంకటేశ్వర స్వామి అనుగ్రహం ప్రతి ఒక్కరికి ఉండాలని, పాడి పంటలు సురక్షితంగా ఉంటూ, ప్రతి ఒక్కరు ఆనందంగా ఉండాలని కోరారు. ఆధ్యాత్మిక ప్రాంతంగా గోరంట్ల గ్రామం విరాజిల్లుతోందని, భవిష్యత్‌లో మరింత అభివృద్ధి పథంలో గోరంట్ల గ్రామం నడవాలని స్వామి వారిని కోరినట్లు చెప్పారు. కార్యక్రమంలో భాగంగా 20వేల మందికి పైగా భక్తులకు, గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రిపుల్ ఎక్స్ సోప్స్ అధినేత అరుణాచల మాణిక్యవేల్, కంచర్ల ఆంజనేయులు, గొడుగులూరి సుబ్బారావు, యనుమళ్ళ నాగేశ్వరరావు, కోలా వెంకటేశ్వర్లు, యర్రంశెట్టి సురేష్, యర్రంశెట్టి విజయ్, చిక్కం శ్రీనివాసరావు, బేతంశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పక్షుల కేంద్రాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి



పక్షుల కేంద్రంలో పక్షులను తిలకిస్తున్న ఆశిష్‌కుమార్ జీనా

పెదకాకాని: పక్షుల కేంద్రాన్ని ప్రసిద్ధ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని ఒరిస్సా రెవెన్యూ శాఖ అడిషనల్ సెక్రటరీ ఆశిష్ కుమార్ జీనా అన్నారు. పెదకాకాని మండలంలోని ఉప్పలపాడు పక్షుల కేంద్రాన్ని బుధవారం ఒరిస్సా రెవెన్యూశాఖ అడిషనల్ సెక్రటరీ సందర్శించారు. ఈ సందర్భంగా ఆశిష్ కుమార్ జీనా మాట్లాడుతూ భారతదేశంలో ఉన్నటువంటి పక్షుల కేంద్రాల్లో ఉప్పలపాడు పక్షుల కేంద్రం ప్రసిద్ధిగాంచిందన్నారు. తక్కువ స్థలంలో ఎక్కువ పక్షులు సేదతీరడం అభినందనీయమన్నారు. పక్షుల కేంద్రం నిర్వహణ బాధ్యతలు చేపట్టిన అటవీశాఖ పనితీరు బాగుందని కితాబిచ్చారు. పక్షుల కేంద్రంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలను చైర్మన్ పి అనిల్ కుమార్ వివరించారు. ఈ కార్యక్రమంలో పక్షుల కేంద్రం చైర్మన్ పెరుమాళ్ళ అనిల్ కుమార్, డీఆర్ఓ వెంకటేశ్వరరావు, బీటు అధికారి సంతోష్‌లు పాల్గొన్నారు. ఒరిస్సా రెవెన్యూ శాఖ అడిషనల్ సెక్రటరీ ఆశిష్ కుమార్ జీనాకు పక్షుల కేంద్రం లోగోతో ఉన్న టీషర్ట్‌ను బహుమతిగా అందజేశారు.

రేపు రథసప్తమి వేడుకలు

తాడేపల్లిరూరల్: పెనుమాకలో వేంచేసియున్న వైష్ణవ మహాదివ్య క్షేత్రంలో ఈనెల 16వ తేదీ రథ సప్తమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు వైష్ణవ మహాదివ్య క్షేత్ర సేవా సంఘం అధ్యక్షుడు చలవాది మల్లికార్జునరావు తెలిపారు. బుధవా రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతనంగా నిర్మించిన స్వామివారి దేవాలయంలో రథసప్తమి వేడుకలను నిర్వహించనున్నామని తెలిపారు. కళ్యాణ వేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో గల మాడవీధులలో ఉదయం 6 గంటలనుంచి రాత్రి 7 గంటల వరకు తిరుమల వాస్తవులు అంగరంగ వైభంగా జరుగుతాయని వివరించారు. అనంతరం రథ సప్తమి వేడుకల పోస్టర్‌ను ఆవిష్కరించారు.